teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 307 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 20 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## వార్షిక బడ్జెట్లో విద్యా రంగానికి రూ.23,108 కోట్లు

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రకటన**



హైదరాబాద్, మార్చి 19 (తీన్మార్ న్యూస్): 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి రూ.23,108 కోట్లు కేటాయిస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్రకటించారు. మొదటి దఫాలో 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు గాను రూ.11,600 కోట్లు ఖర్చు చేస్తామని

మిగతా 2 లో



# దేశంలో రేషన్ కార్డులు దుర్వినియోగం

రాష్ట్ర ప్రభుత్వాలు అనర్హుల రేషన్ కార్డుల రద్దు చేయాలి

ఈ మేరకు ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ

రేషన్ కార్డులపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

రేషన్ కార్డులపై దేశ అత్యున్నత న్యాయమైన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోనే అనేక చోట్ల రేషన్ కార్డులు దుర్వినియోగం అవుతున్నాయని అభిప్రాయపడింది.

న్యూ ఢిల్లీ, మార్చి 19 (తీన్మార్ న్యూస్):పేదల ఫలాలు ధనికులు అనుభవిస్తున్నారని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అనర్హుల రేషన్ కార్డుల రద్దు చేయాలని ఆదేశించింది. రేషన్ కార్డులు ప్రదర్శన కోసమే ఉపయోగిస్తున్నాయని పలు రాష్ట్రాలపై కోర్టు మండిపడింది. కాగా, కొవిడ్ సమయంలో వలస కార్మికులు

మిగతా 2 లో

# తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు

రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు

మూల వ్యయం రూ.36,504 కోట్లు

ఇచ్చిన మాటలను ఈ బడ్జెట్‌లో పాతరేశారు

బడ్జెట్ పై కేటీఆర్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, మార్చి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీలో ఈ రోజు ఉదయం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. మొత్తం 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉన్నట్లు సూచించారు. అలాగే

మిగతా 2 లో

పంచాయతీ రాజ్ కు భారీగా కేటాయింపులు

పావు వంత నిధులను కేటాయించిన సర్కారు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం

ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ అభివృద్ధిపైనా దృష్టి

పర్యాటకానికి ప్రాధాన్యం

పరిశ్రమలకు పెద్దపీట

6 గ్యారెంటీలకు రూ. 56,084 కోట్లు

ఇందిరమ్మ ఇండ్లకు 12,571 కోట్లు

3,04,965 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం



## ఆరు గ్యారెంటీలకు ప్రాధన్యం ఇస్తూ

# రాష్ట్ర బడ్జెట్

ఆరు గ్యారెంటీలకు ప్రాధన్యం ఇస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసే దిశగా రాష్ట్ర బడ్జెట్ ఆవిష్కృతమైంది. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తం 3,04,965 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను బుధవారం డిప్యూటీ సీఎం శాసన సభ ముందుంచారు.

## వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా నిధులు

తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): ఆరుగ్యారెంటీల్లోని తొమ్మిది ఉప అంశాలకు సంబంధించి రూ. 56,084 కోట్లు కేటాయించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లకోసం 12,571 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయానికి పెద్ద పీట వేయడం విశేషం. వ్యవసాయ రంగానికి 24,239 కోట్లు కేటాయించారు. రైతు భరోసా కోసం 18 వేల కోట్లను కేటాయించింది ప్రభుత్వం. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పశుసంవర్ధక శాఖకు

మిగతా 2 లో





# హైదరాబాద్ అభివృద్ధిపై సర్కార్ ఫోకస్

కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళికలు

ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి రూ.2,700 కోట్లు

హైదరాబాద్, మార్చి 19 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై సర్కార్ ప్రధానంగా ఫోకస్ పెట్టింది. 2025-26 వార్షిక బడ్జెట్‌లో అభివృద్ధి పనులకు గాను భారీగా నిధులు కేటాయించింది. పారిశ్రామిక వృద్ధి కోసం హైదరాబాద్ మెగా

మిగతా 2 లో

## భారత్‌లో 210 లక్షల కోట్లకు చేరిన యూపీఐ లావాదేవీలు

భీమ్- యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు

కేంద్ర కేబినెట్ లో పలు అంశాలపై కీలక నిర్ణయాలు



న్యూ ఢిల్లీ, మార్చి 19 (తీన్మార్ న్యూస్): కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. భారత్‌లో యూపీఐ లావాదేవీలు 210 లక్షల కోట్లకు చేరాయి. ఇందులో భాగంగా భీమ్- యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ప్రకటించింది. ప్రతి రెండు వేల రూపాయల లోపు లావాదేవీలకు 0.15శాతం ఇన్సెంటివ్ అందించనుంది. దీంతో పాటు చిరు

మిగతా 2 లో



## బడ్జెట్‌ను పరిశీలిస్తే డొల్ల అని తేలిపోయింది

**కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు**

హైదరాబాద్, మార్చి 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే డొల్ల అని తేలిపోయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. బడ్జెట్ తీరును విశ్లేషిస్తే అబద్దాలు అంకెల గారడీ 6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని, ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోందని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా

మిగతా 2 లో

## భారత్, మాల్దీవుల ద్వైపాక్షిక వాణిజ్య లావాదేవీలకు అనుమతి

**భారత రిజర్వ్ బ్యాంక్ సోమవారం సర్క్యులర్ జారీ**



.. వివరాలు 2లో

## ఎండలకు ఉక్కిరిబిక్కిరి అవుతున్న వేళ చల్లని కబురు

రాష్ట్రంలో మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం

ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడి



తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కంటే అదనంగా 4నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

మిగతా 2 లో

## క్రేన్ వక్కపొడి సంస్థలో ఐటీ అధికారులు దాడులు

**కేజీల కొద్దీ బంగారం, వెండి, కోట్ల డబ్బు స్వాధీనం**




తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): ప్రముఖ వక్కపొడి సంస్థలో ఐటీ అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో కేజీల

మిగతా 2 లో




## భద్రతా దృష్ట్యా క్రికెట్ స్టేడియంలోకి కొన్ని వస్తువులు నిషేధం

**ఐపీఎల్ అభిమానులకు పోలీసుల సూచనలు**

హైదరాబాద్, మార్చి 19 (తీన్మార్ న్యూస్): ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మరి కొద్ది రోజుల్లో మార్చి 22న ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ సారి కూడా ట్రోఫీ కోసం 10 జట్లు పోటీ

మిగతా 2 లో

## కేటీఆర్‌కు హైకోర్టులో భారీ ఊరట

కేసును క్వాష్ చేస్తూ ధర్మాసనం తీర్పు



.. వివరాలు 2లో


## లిక్కర్ అమ్మకాల దరఖాస్తులకు గడువు పొడిగింపు

**ఏప్రిల్ 2 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం**



.. వివరాలు 2లో

# ఆరు గ్యారెంటీలకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర బడ్జెట్



మొదటి పేజీ తరువాయి

కూడా 1,674 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అలాగే పంచాయతీరాజ్ శాఖకు అత్యధికంగా 31,605 కోట్లను కేటాయించింది. మొత్తంగా పల్లెలకు 75 వేల 718 కోట్ల రూపాయలను బడ్జెట్ లో కేటాయించడం విశేషం. మొత్తం బడ్జెట్ లో దాదాపుగా పావు వంతు మొత్తాన్ని సర్కారు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికే కేటాయించింది. వీటితో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, చేనేత కారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చింది.

**హైదరాబాద్, ఫ్యూచర్ సిటీలపైనా దృష్టి**

హైదరాబాద్ అభివృద్ధి కోసం ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణం, రోడ్ల విస్తరణకు టాప్ ప్రయార్టీ ఇస్తోంది. సిటీకి 2050 లక్ష్యంగా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్టు తెలిపింది. ఫ్యూచర్ సిటీపై ప్రత్యేక శ్రద్ధం పెట్టిన ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక డెవలప్ మెంట్ అథారిటీని ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. యావత్ ప్రపంచాన్ని ఆకర్షించడమే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ అథారిటీ కి 100 కోట్లు కేటాయిస్తున్నట్టు వివరించింది. పర్యాటక రంగానికి ప్రాధాన్యం ఇస్తూ గోదావరి, కృష్ణ నదులపై లాంచీలు, జెట్టీలు ప్రవేశపెడతామని తెలిపారు. వీటితో పాటు పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని వివరించారు.

**విద్య, వైద్యానికి ప్రాధాన్యం**

విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నట్టు డిప్యూటీ సీఎం చెప్పారు. యూనివర్సిటీల అభివృద్ధికి రూ. 500 కోట్లు, ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు 2,900 కోట్లు కేటాయిస్తున్నట్టు వివరించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద గతంలో 5 లక్షల వరకు బీమా కల్పించే వారని దానిని రూ. 10 లక్షలకు పెంచినట్టు డిప్యూటీ సీఎం వివరించారు.

# దేశంలో రేషన్ కార్డులు దుర్వినియోగం అవుతున్నాయ్



మొదటి పేజీ తరువాయి

ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని గతంలోనే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# ఎండలకు ఉక్కిరిబిక్కిరి అవుతున్న వేళ చల్లని కబురు

మొదటి పేజీ తరువాయి

అవుతున్నాయి. పది దాటితే బయటికి వెళ్లాలంటే జనం భయపడిపోతున్నారు. అయితే ఎండలు, తీవ్రమైన వేడితో సతమతమవుతున్న తెలంగాణ వాసులకు కొంత ఊరట. రాష్ట్రంలో పలుచోట్ల మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు, తుఫాను సంభవించే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది. ముఖ్యంగా హైదరాబాద్ లో మార్చి 22 నుంచి మూడు రోజుల పాటు వాతావరణం పూర్తిగా మారిపోతుంది. వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావారణ శాఖ తెలిపింది. ఇక తెలంగాణలోని మిగతా ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణలో ఉరుములు, బలమైన ఈదురుగాలులు, వడగళ్ల తుఫానులు సంభవించే అవకాశం ఉంది. మార్చి 22న సెంట్రల్, నార్త్ తెలంగాణతో ప్రారంభమై మార్చి 23, 24న దక్షిణ, తూర్పు తెలంగాణ వరకు విస్తరించే అవకాశం ఉంది. తూర్పు తెలంగాణలో తీవ్రమైన తుఫానులు సంభవించే అవకాశం ఉంది.

మార్చి 22, 23 తేదీల్లో తెలంగాణలోని మంచిర్యాలు, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, దిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల్‌లలో కూడా ఈదురు గాలులుతో కూడిన తుఫానుకు అవకాశం ఉంది. మరోవైపు ఇదే 22, 23తేదీల్లో హైదరాబాద్ నగరంతో పాటు మరో 17 జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నిర్మల్, ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, హన్మకొండ, వరంగల్, జనగాం, మేడ్చల్, యాదాద్రి, సూర్యాపేట, రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వడగండ్ల వానలు, బలమైన గాలులు కూడా వీచే అవకాశం ఉంది.

# హైదరాబాద్ అభివృద్ధిపై సర్కార్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి



మాస్టర్ ప్లాన్- 2050 టార్గెట్‌గా పెట్టుకుని గ్లోబల్ టెట్ హబ్‌తో పాటు నగరాన్ని కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దనున్నారు. ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి రూ.2,700 కోట్లు కేటాయించారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక సదుపాయాల కల్పనకు %ఎ-జ×స% ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా 31 ఫ్లై ఓవర్లు, 17 అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఆ పనులకు గాను బడ్జెట్‌లో రూ.7,032 కోట్లతో ప్రణాళికలు రూపొందించారు. అదేవిధంగా రూ.150 కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. నగరంలో వరద నివారణకు రూ.5,942 కోట్లు వెచ్చించారు. NH-163కి ఇరువైపులా పారాశ్రామిక కారిడార్ నిర్మించనున్నారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని శివారు ప్రాంతాల్లో సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులను నెలకొల్పనున్నారు. ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు, 200 ఎకారల్లో AI సిటీ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించారు. అదేవిధంగా ITIs ను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి మొత్తం 65 సెంటర్లలో టాటా టెక్నాలజీ భాగస్వామ్యతో ప్రత్యేక కోర్సులను అమలు చేయనున్నారు. BFSI రంగంలో టెక్ ట్రైనింగ్ ద్వారా సుమారు 10 వేల మందికి లబ్ధి చేకూరనుంది. ఇక తెలంగాణ డిజిటల్ ఉపాధి కేంద్రాన్ని అధునీకరించనున్నారు.

# తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు

మొదటి పేజీ తరువాయి

మూల వ్యయం రూ.36,504 కోట్లు గా చూపించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన ఈ రెండో బడ్జెట్ పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ లో ఆయన బడ్జెట్ పై స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ లో ఆరు గ్యారెంటీలను మరచిపోయారు, నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలు అని ఇచ్చిన మాటలను ఈ బడ్జెట్‌లో పాతరేశారని విమర్శించారు. అలాగే ఈ బడ్జెట్ చూసిన తర్వాత తెలంగాణ మహిళలు, వృద్ధులు నిరాశకు గురయ్యారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన 420 హామీల గురించి బడ్జెట్ లో ఎక్కడ నిధులు కేటాయించలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం పథకం, 4000 పింఛన్, మహిళలకు 2500 పథకాలకు ఈ బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు చేయలేదని కేటీఆర్ మండిపడ్డారు.

# భారత్‌లో 210 లక్షల కోట్లకు చేరిన యూపీఐ లావాదేవీలు

మొదటి పేజీ తరువాయి

వ్యాపారుల్ని ప్రోత్సహించేందుకు రూ.1500 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయి. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేవు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు పెరుగుతున్నాయి. తద్వారా లావాదేవీల్లో ఛార్జీలను భరించాల్సి వస్తోంది. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు ఛార్జీలు విధించడంలేదు అని తెలిపారు. దీంతో పాటు పలు కీలక నిర్ణయ తీసుకుంది. వాటిల్లో

అసోంలో బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా యూరియా ఫ్యాక్టరీకి ఆమోదం

రూ.10,601 కోట్లతో అమ్మోనియా కాంప్లెక్స్ ఏర్పాటు

రూ.2,790 కోట్లతో దేశంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి పచ్చజెండా

గోకుల్ మిషన్‌కు రూ.3,400 కోట్లు కేటాయింపు

రూ.4,500 కోట్లతో మహారాష్ట్రలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు ఆమోదం

# బడ్జెట్‌ను పరిశీలిస్తే డొల్ల అని తేలిపోయింది

మొదటి పేజీ తరువాయి



గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని, అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్‌ను సాధనంగా చేసుకోవడం సిగ్గు చేటన్నారు. 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందన్నారు. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు బడ్జెట్‌లో గొప్పలు చెప్పిన సర్కార్ అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. మహిళలకు రూ.2,500, తులం బంగారం, స్కూటీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ గత బడ్జెట్ లోనూ, ఈ బడ్జెట్‌లోనూ నయాపైసా కేటాయించలేదన్నారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతిపై బడ్జెట్‌లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు అని తెలిపారు. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదని, వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసిందని అన్నారు. బడ్జెట్ కేటాయింపులకు, ఆచరణకు అసలు పొంతనే లేదన్నారు. గత(2024-25) ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు కూడా ఖర్చయినా దాఖలాల్లేవని తెలిపారు. అబద్దాల్లో, అంకెల్లో కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయిందని విమర్శించారు. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా ఆచరణలో మాత్రం నయా పైసా ఖర్చు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోందేని, గత బడ్జెటట్‌లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు అని పేర్కొన్నారు. బడ్జెట్ కేటాయింపులను చూస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలకంటే మైనారిటీలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమైనట్లుగా తేట తెల్లమైందని ఆరోపించారు. విద్య, వైద్య రంగాల కేటాయింపులు దారణమని, రైతుకిచ్చిన హామీలన్నీ హుష్ కాకి అయ్యాయని విమర్శించారు. బడ్జెట్ తీరు తెన్నులను విశ్లేషిస్తే కాంగ్రెస పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా గాడి తప్పినట్లు కన్పిస్తోందని, ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లుగా కాంగ్రెస్ పాలన మారిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకువచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతో పాటు కాంగ్రెస్ సర్కార్ గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

# భద్రతా దృష్ట్యా క్రికెట్ స్టేడియంలోకి కొన్ని వస్తువులు నిషేధం

మొదటి పేజీ తరువాయి




పడుతున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సైతం ఐపీఎస్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలోనే రాచకొండ పోలీసులు ఐపీఎల్ అభిమానులకు కీలక సూచనలు జారీ చేశారు. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో కొన్ని వస్తువులు నిషేధించినట్లు నోటిసుల్లో పేర్కొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా స్టేడియంలోకి కొన్ని రకాల వస్తువులను నిషేధించారు. వాటిలో ల్యాప్‌టాప్, సెల్ఫీ స్టిక్‌లు, వాటర్ బాటిళ్లు, ఆల్కహాల్, కూల్‌డ్రింక్స్, కెమెరాలు, సిగరెట్లు, అగ్గిపెట్టెలు, లైటర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్లూటూత్ హెడ్‌ఫోన్స్, ఎయిర్ పాడ్స్, ఇయర్ ఫోన్స్, గన్స్, పదునైన వస్తువులు, పెంపుడు జంతువులు, హెల్మెట్లు, బైనాక్యులర్స్, బ్యాగులు/హ్యాండ్ బ్యాగ్స్, బయటి తినుబండారాలు, ఫైర్ క్రాకర్స్, డ్రగ్స్‌లను స్టేడియంలోకి తీసుకెళ్లడానికి వీల్లేదు. ఈ మేరకు రాచకొండ పోలీసులు ఇవాళ ఎక్స్ వేదికగా వెల్లడించారు. సామాన్లు భద్రపరిచే క్లాక్ రూమ్స్ కూడా అందుబాటులో లేవని స్పష్టం చేశారు. అందరికీ సురక్షితమైన, ఆనందించదగిన అనుభవాన్ని అందించడానికి పోలీస్ సిబ్బందితో సహకరించాలని స్టేడియానికి వచ్చే అభిమానులను కోరారు.

# భారత్, మాల్దీవుల ద్వైపాక్షిక వాణిజ్య లావాదేవీలకు అనుమతి

న్యూ ఢిల్లీ, మార్చి 19 (తీన్మార్ న్యూస్) భారతదేశం మరియు మాల్దీవుల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య లావాదేవీల పరిష్కారాన్ని ప్రస్తుత ఆసియా క్లియరింగ్ యూనియన్ యంత్రాంగంతో పాటు భారతీయ రూపాయలు మరియు మాల్దీవియన్ రుఫియా స్థానిక కరెన్సీలలో అనుమతించబడుతుంది. ఈ విషయంలో భారత రిజర్వ్ బ్యాంక్ సోమవారం ఒక సర్క్యులర్ జారీ చేసిందని మాల్దీవులలోని మీడియా నివేదికలు హైలైట్ చేశాయి. ద్వైపాక్షిక వాణిజ్యం 548 మిలియన్ యూఎస్ డాలర్లకు మించి ఉండటంతో భారతదేశం మాల్దీవులకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్నందున ఈ చొరవ మాల్దీవులకు పెద్ద ఎత్తున సహాయపడుతుందని భావిస్తున్నారు. గత ఏడాది నవంబర్‌లో ఆర్బీఐ మరియు మాల్దీవుల ద్రవ్య అథారిటీ మధ్య అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఒప్పందం స్థానిక కరెన్సీలలో వాణిజ్య పరిష్కారాలను సులభతరం చేయడానికి ఒక చట్రాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ చొరవ మాల్దీవులు మరియు భారతదేశం మధ్య వాణిజ్య మరియు ఆర్థిక సంబంధాలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన ముందడుగు అని ఎంఎంఏ గుర్తించింది.


# కేటీఆర్‌కు హైకోర్టులో భారీ ఊరట



హైదరాబాద్, మార్చి19 (తీన్మార్ న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో తనపై నమోదైన కేసు కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా కేసును క్వాష్ చేస్తూ బుధవారం ధర్మాసనం తీర్పునిచ్చింది. కాంట్రాక్టర్లు, బిల్డర్ల నుంచి రూ.2500 కోట్లు వసూలు చేసి సీఎం ఢిల్లీకి ముట్టజెప్పారని సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా మాట్లాడారని, సీఎం స్థాయి వ్యక్తి గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడినందుకు కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎంపీ అనిల్ ఫిర్యాదు చేశారు. కాగా ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై కేసు నమోదు చేశారని, తాను రేవంత్ రెడ్డిని అవమానించేలా మాట్లాడలేదని, తనపై నమోదైన తప్పుడు కేసును కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఇరువైపులా వాదనలు విన్న కోర్ట్ కేటీఆర్ పై నమోదైన కేసును కొట్టివేస్తున్నట్టు తీర్పు వెలువరించింది.

# లిక్కర్ అమ్మకాల దరఖాస్తులకు గడువు పొడిగింపు

తెలంగాణ బ్యూరో, మార్చి 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే బీర్లు, లిక్కర్ అమ్మేందుకు కంపెనీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇచ్చిన నోటిఫికేషన్ ఇచ్చింది. ఇప్పటివరకు దాదాపు 39 వరకు దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. గత నెల 24న నోటిఫికేషన్ జారీ చేయగా మార్చి 15 వరకు దరఖాస్తులు స్వీకరించాలని ముందుగా ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా దరఖాస్తులకు గడువు పెంచింది. ఏప్రిల్ 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ మేరకు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తయారీ, సరఫరాదారులను ఆహ్వానిస్తోంది. గతంలో మద్యం సరఫరాకు కొత్త బ్రాండ్లు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం పరిశీలించి అనుమతి ఇచ్చేది. కానీ, ఇప్పుడు ప్రభుత్వమే నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. కొత్త కంపెనీలే కాకుండా ఇప్పటికే మద్యాన్ని సరఫరా చేస్తున్న కంపెనీలు కూడా కొత్త బ్రాండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని టీజీబీసీఎల్ పేర్కొంది. మరోవైపు ఇటీవలే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచారు.



# క్రేన్ వక్కపొడి సంస్థలో ఐటీ అధికారులు దాడులు

మొదటి పేజీ తరువాయి

కొద్దీ బంగారం, వెండితోపాటు కోట్ల కొద్ది డబ్బు స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ప్రముఖ వక్కపొడి క్రేన్ సంస్థకు చెందిన తెలంగాణ, ఏపీల్లోని కార్యాలయపై బుధవారం ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. పన్ను ఎగవేతకు సంబంధించిన సమాచారంతో గత రెండు రోజులుగా గుంటూరు, విజయవాడలో తనిఖీలు నిర్వహించిన ఐటీ అధికారులు బుధవారం హైదరాబాద్ లోని ఆ సంస్థ కార్యాలయంలో దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పన్నులో లెక్కలు చూపని 40 కేజీల బంగారం, 100 కేజీల వెండిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా కోట్ల కొద్ది నగదును కూడా సీజ్ చేసినట్టు సమాచారం. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతునట్టు తెలుస్తోంది.

# వార్షిక బడ్జెట్లో విద్యా రంగానికి రూ.23,108 కోట్లు

మొదటి పేజీ తరువాయి



ప్రకటించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో IIT-JEE, NEET కోచింగ్‌తో పాటు ఉచిత వసతులు కల్పించబోతున్నామని ప్రకటిచించారు. గురుకులాల్లో డైట్ ఛార్జీలు 40 శాతం, కాసటిక్ ఛార్జీలు 200 శాతం పెంచబోతున్నామని అన్నారు. పాఠశాలల్లో గ్రీన్ ఎనర్జీ కోసం సౌర విద్యుత్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు కడుపు మార్చుకుండా ఉచితంగా సాయంత్రం వేళ స్నాక్స్ పథకానికి శ్రీకారం చుట్టబోతున్నట్లుగా ప్రకటించారు. ఇక సంక్షేమ వసతి గృహాల్లో 'కామన్ డైట్' స్కీం అమలు చేయ-ంబోతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో వెల్లడించారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, మార్చి 19 (తీన్మార్ న్యూస్): మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ భాగస్వామ్యం అయినటువంటి విద్యాశాఖ సిబ్బందికి, పరీక్షలు రాయ-ంబోతున్నటువంటి జిల్లాలోని సమస్త యాజమాన్య పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ముందస్తుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆల్ ది బెస్ట్ తెలియజేయడం జరిగింది. పరీక్ష పూర్తయ్యే వరకు ఎటువంటి కరెంట్ కటింగ్ ఉండకూడదని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీసం ఇద్దరూ పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది మెడికల్ కిట్ తో అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలో నిమగ్నమైనటువంటి విద్యాశాఖ, వివిధ సహకార శాఖల సిబ్బందికి క్రింది సూచనలు చేయడం జరిగింది.

1) పదవ తరగతి పరీక్షలలో డ్యూటీ కేటాయించబడినటువంటి సిబ్బంది అందరూ కూడా గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.
2) సిబ్బంది అందరికీ కూడా చీఫ్ సూపరిండెంట్ ఫోటో అటెస్టేషన్ తో ఐడి కార్డ్స్ అందజేయాలి.
3) చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు ఇన్విజిలేటర్లకు ముందు రోజు శిక్షణ ఇవ్వాలి.
4) మీ సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలు తీసుకువచ్చేటప్పుడు తప్పకుండా పోలీస్ ఎస్కార్ట్ తో మాత్రమే బయలుదేరాలి.
5) ప్రతిరోజు ఇన్విజిలేటర్లకు డ్రా ద్వారా రూమ్ అలాట్మెంట్ చేయాలి.
6) చీఫ్ సూపర్డెంట్ తో సహా పరీక్షా కేంద్రంలోకి సిబ్బంది మరియు విద్యార్థులకు ఎవరికి కూడా సెల్ఫోన్ అనుమతి లేదు.



7) పరీక్షా కేంద్రం గేటు బయట ఉన్నటువంటి పోలీసు సిబ్బంది ద్వారా మాత్రమే అత్యవసర సమయంలో ఫోన్ వినియోగము మరియు డీఈఓ కార్యాలయానికి మొదటి అరగంటలోగా విధిగా విద్యార్థుల హాజరు తెలుపాలి.
8) పరీక్ష నిర్వహణ సమయంలో పరీక్షలకు సంబంధంలేని ఇతర వ్యక్తులు ఎవరిని కూడా లోనికి అనుమతించకూడదు.
9) పరీక్ష నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చీఫ్ సూపరిండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలి.
10) పరీక్షల నిర్వహణలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైనట్లయితే వెంటనే బందోబస్తు పోలీస్ ఫోన్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకు రాగలరు.
11) పరీక్ష జరిగే ప్రతిరోజు చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మీ సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఖచ్చితంగా ఎనిమిది గంటలకు హాజరై సెట్ కాన్ఫరెన్స్లో డిఇఓ, ACGE గారి సూచనలు విన్న తర్వాత మాత్రమే కస్టోడియన్ జాయింట్ కస్టోడియన్ సమక్షంలో ప్రశ్నాపత్రాల బాక్సులు ఓపెన్ చేసి ఎవరి సెంటర్ వారిగా వారు ప్రశ్నాపత్రాల ప్యాకెట్లు ఎస్కార్ట్ సమక్షంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.
12) కస్టోడియన్ మరియు జాయింట్ కస్టోడియన్ లు విధిగా 7:45 వరకు పోలీస్ స్టేషన్కు చేరుకొని సిద్ధంగా ఉండాలి.
13) CS & DO లు పరీక్ష ప్రారంభం ముందు ప్రశ్నాపత్రాల ప్యాకెట్ తప్పకుండా సీసీ కెమెరా లో రికార్డు అయ్యే విధంగా ఓపెన్ చేయాలి.
పరీక్ష అనంతరం సమాధాన పత్రాల ప్యాకింగ్ కూడా సీసీ కెమెరాలో రికార్డు అయ్యే విధంగా మాత్రమే ప్యాక్ చేసి షీల్ చేయాలి.
14) పరీక్ష అనంతరం సమాధాన పత్రాల సీల్డ్ ప్యాకెట్ పోస్ట్ ఆఫీస్ లో సంబంధిత సిఎస్, డివో మరియు పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో డిపాజిట్ చేయాలి.
15) విద్యార్థులను గేటు వద్దనే స్క్రీనింగ్ చేసి పరీక్షా కేంద్రంలోనికి పంపించాలి. అమ్మాయిలను మహిళ ఇన్విజిలేటర్లు లేదా మహిళా కానిస్టేబుల్ తో మాత్రమే స్క్రీనింగ్ చేపించండి.

**విద్యార్థులకు సూచనలు**

1) విద్యార్థులు ఒకరోజు ముందే మీ హాల్ టికెట్ పై పేర్కొన్న పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలి.
2) పరీక్ష జరిగే ప్రతిరోజు విద్యార్థులు గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.
3) విద్యార్థులు ఎవరూ కూడా సెల్ఫోన్, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచ్ తదితర ఎలక్ట్రిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదు.
4) విద్యార్థులు ప్రతిరోజు హాల్ టికెట్ మినహా ఎటువంటి కాగితాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకూడదు.
5) విద్యార్థులు ఎవరూ కూడా మీ పాఠశాలకు సంబంధించిన యూనిఫామ్ ధరించి పరీక్షా కేంద్రానికి రాకూడదు.
6) విద్యార్థులు పెన్నులు, పెన్సిల్, స్కేల్ లాంటివి ఎవరివి వారే తెచ్చుకోవాలి. పరీక్షా సమయంలో ప్రక్కన విద్యార్థులను అడిగి ఇబ్బంది పెట్టకూడదు.
7) కన్నాయిగూడెం మండలంలోని విద్యార్థులకు ఏటూరునాగారం వెళ్ళుటకు ఉదయం 7:30 నిమిషాలకు ఆర్టీసీ బస్సు ప్రత్యేకంగా నడపబడుతుంది. మరియు తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి విద్యార్థులకు బస్టాండ్ నుండి 8 నుండి 8:30 మధ్యలో RTC బస్సు నడపబడుతుంది.
8) విద్యార్థులు మొదటి రోజు ఎటువంటి హడావుడి, ఫోబియాకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయగలరు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



వనపర్తి మార్చ్ 19 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 BNSS యాక్ట్ - 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ శ్రీజిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు.జిల్లా లో 40 పరీక్షా కేంద్రాలలో 7,717 మంది విద్యార్థులు వ్రాసే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్సీ బీసీ బిల్లుల ఆమోదంపై కాంగ్రెస్ నాయకులు హర్షం

**సీఎం డిప్యూటీ సీఎం మక్తల్ శాసనసభ్యులు చిత్రపటాలకు పాలాభిషేకం**



ఆత్మకూర్ మార్చ్ 19 తీన్మార్ న్యూస్:- తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించడం పట్ల వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో బుధవారం రోజు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పురా వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు అన్ని పార్టీల మద్దతుతోనే 42 శాతం బీసీ రిజర్వేషన్ పెంపకం ఎస్సీ వర్గీకరణ అమలుకు బిల్లు ఆమోదించడం అభినందనీయమని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆత్మకూర్ మండలాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూర్ పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా మక్తల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు తులసిరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చే సంక్షేమ పథకాలు పెంచాలి



అమరచింత మార్చ్ 19 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా అమరచింత మండలం మార్క్స్ భవన్ లో బుధవారం రోజు తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణం కార్మిక సంఘం హెచ్74 టి యు సి ఐ అనుబంధం మూడవ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘ%శీ(ఖజ×%)జిల్లా ప్రధాన కార్యదర్శి %జ% రాజు, %ఖజ×% జిల్లా కార్యదర్శి ప్రసాద్ లు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు వెంటనే పథకాలను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .దరఖాస్తు చేసుకొని రెండు మూడు సంవత్సరాలు అయినా డబ్బులు ఇంతవరకు శాంక్షన్ కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు .సైట్ మార్పు పేరుతో డేటా పోయిందని రీలోడ్ చేపిస్తున్నారు దీని వలన చాలా ఆలస్యం జరుగుతుంది అని అన్నారు .స్కీములకు సంబంధించిన డబ్బులు దాదాపు 15 .20 సంవత్సరాల క్రితం నిర్ణయించిన వి అమలు చేస్తున్నారు. సహజ మరణానికి ఇచ్చే లక్ష 30 వేలను ఐదు లక్షలకు పెంచాలని ,ప్రమాద మరణానికి ఇచ్చే 6,30,000 ను 10 లక్షల కు పెంచాలని, మ్యారేజి మెటర్నటీ బెనిఫిట్లకు ఇచ్చే 30 వేలను 50 వేలకు పెంచాలని అనేకసార్లు ప్రభుత్వానికి బోర్డుకు కార్మికులు, కార్మిక సంఘాలు విన్నవించి నను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు 60 సంవత్సరములు దాటిన అర్హులైన కార్మికులకు 5000 రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈనెల 25న జరిగే రాష్ట్ర మహాసభలో కార్మికుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కై భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందించుకోవడం జరుగుతుందని ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జిలాని,పార్టీ మండల కార్యదర్శి రాజన్న, సామెలు,కురుమన్న, మాస్లామని, సత్యనారాయణ, ప్రేమరత్నం, పాషా తదితరులు పాల్గొన్నారు

సజావుగా సాగుతున్న ఇంటర్ పరీక్షలు

## ఇంటర్ పరీక్ష సరళిని పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, మార్చి 19 (తీన్మార్ న్యూస్): స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాల/ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష తీరును బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీ గదిలో పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల గురించి, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సెంటర్లో ఏర్పాటుచేసిన మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ జితేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం



హనుమకొండ, మార్చి 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ 42 శాతం చట్టబద్ధత కల్పించి తెలంగాణ బీసీ లకు న్యాయం జరిగేలా కృషి చేసినందుకు మరియు ఎన్నో ఏళ్ళ సుదీర్ఘ పోరాటమైన ఎస్సీ వర్గాలకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలనుసారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్ర పటానికి జిల్లా ఎస్,సి, డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మరియు జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా బొమ్మతి విక్రం మాట్లడుతూ పకడ్బందీగా కుల గణన పూర్తి చేసి బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్. సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి రామకృష్ణ మాట్లడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకుగాను మరియు ఎన్నో ఏళ్ల నుంచి బీసీలు కులగనన విషయంలో మదన పడుతున్న సమయంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టినందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ మరియు ఎస్సీ వర్గీకరణ లో ప్రత్యక్షమైన చొరవ చూపినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహకి మరియు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు. గతంలోనూ కడియం శ్రీహరి ప్రత్యేమైన కీలకపాత్ర పోషించారు అదే తరహాలో ఇప్పుడు కూడా వారు కీలక పాత్ర పోషించి ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు అహర్నిశలు శ్రమించినందుకు వారికి ఎస్సీ సామాజిక వర్గం తరపున ప్రతేఖ్యమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము మరియు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కి మరియు మంత్రులు మరియు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామంటూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఇప్పుడు నిలువెత్తు నిదర్శనం ఇటు బీసీలకు మరియు ఎస్సీలకు సామాజిక న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో జరగడం చాలా ఆనందంగా ఉంది గత పదేళ్లుగా బీఆర్ ఎస్ పాలనలో ఎస్సీలు మరియు బీసీలు ఎంతగానో అరి గోసలు పడ్డారు బిఆర్ఎస్ అహంకారానికి బలయ్యారని ప్రభుత్వం తరఫున వచ్చే ఫలాలను అందుకోలేకపోయారు ఉద్యోగ అవకాశాలు లేక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడ్డారు. అప్పుడు జరగని సామాజిక న్యాయం ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎస్సీలకు మరియు బీసీలకు సామాజిక న్యాయం జరిగిందని ముందు తరాలకు రేవంత్ రెడ్డి అందించిన గొప్ప వరమని రామకృష్ణ చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ తోట వెంకన్న కార్పొరేట్ పోతుల శ్రీమాన్, బీసీ సెల్ అధ్యక్షులు విక్రం జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు రణధీర్, భాస్కర్, వినయ్ కుమార్, ఎర్ర మహేందర్, కిరణ్, మేరీ, సుకన్య, తాళ్ల పెల్లి సుధాకర్, ఈర మహేందర్,గొర్రె మహేందర్ , జయరాం, సుజాత, సుగుణ, ఝాన్సీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాచాల పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదు.



దేవరకద్ర ప్రతినిధి,మార్చి19( తీన్మార్ న్యూస్) : రాచాల యుగేందర్ గౌడ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని బిసి పొలిటికల్ మదనాపురం మండల అధ్యక్షులు బి.మహేందర్ నాయుడు హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు చేస్తూ బట్ట కాల్చి మీనేస్తే చూస్తూ ఊరికే ఉంటామనుకొని భ్రమ పడుతున్నారని కోరారు.సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేసిన వారిపై ప్రతి మండల,జిల్లా కేంద్రాల పోలీస్ స్టేషన్లో కంప్లయింట్ చేయడంతో పాటు వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తాం ఆరోపణలు చేశారు. దమ్ము ధైర్యం ఉంటే ఆరోపణ నిరూపించండి అంతేకానీ ఇష్టం వచ్చినట్లు పేర్లు రాయకుండా వెదవల్లా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే తాటతీస్తాం హెచ్చరించారు. గత 15 ఏళు గా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ.. బీసీ ఉద్యమాలు చేస్తూ బీసీల చైతన్యం కోసం అనేక ఉద్యమాలు చేస్తూ...అక్రమ కేసులు ఎదుర్కుంటూ ప్రజలకు న్యాయం చేసే విధంగా పోరాడుతున్న వ్యక్తి రాచాల యుగంధర్ గౌడ్ అన్ని ఆరోపించారు.

## లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 19 (తీన్మార్ న్యూస్): మార్చ్ 19 లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని పరీక్ష చేయించిన వారు, చేసిన వారు,ప్రోత్సహించిన వారు,శిక్షార్హులు అవుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధు-సూదన్ స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు,జిల్లాలో ప్రస్తుతం 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 9 ప్రైవేట్ సెంటర్లో పనిచేస్తున్నాయని తెలిపారు లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు చేయకూడదని లింగ నిద్దరణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు అలా చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూపాయలు 50 వేల జరిమానా విధిస్తారని ఆచరించారు ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 944 0 586 98 2 నంబరుకు సమాచారం అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కవిత గైనకాలజిస్టు, డాక్టర్ సురేందర్ పీడియాట్రిషన్, సోషల్ వర్కర్లు, డెమో శ్రీదేవి మొదలగు వారు పాల్గొన్నారు.



## దాహం దాహం అంటున్న పల్లెలు

**తాగునీటికి కటకటలాడుతున్న పల్లెలు.**

**తాగునీటి సమస్యతో రోడ్డెక్కుతున్న ప్రజలు.**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట్ రాములు.**



దేవరకద్ర ప్రతినిధి,మార్చి19(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా మదనాపురం మండల పరిధిలోని కొన్నూర్ గ్రామం మరియు కొన్నూరు పెద్ద తండా గ్రామాలలో ప్రజలు తాగేందుకు నీరు లభించక,దాహం తీరే దారి లేక దిక్కుతోచని స్థితిలో పడ్డారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు చేశారు.వేసవిలో ఎండలు ముదిరేకొద్దీ నీటి ఎద్దడి మరింత తీవ్రమయ్యే పరిస్థితి నెలకొంది.ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల నుంచి మంచినీటి కష్టాలతో కన్నీరు కారుస్తున్న దయ తలిచే వారు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి కైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారని కోరారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

**ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్**



ఆత్మకూర్ మార్చి 19 తీన్మార్ న్యూస్: వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ పోలీస్ శాఖ సిబ్బంది వాహనదారులకు మరియు ప్రయాణికులకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని వాహనదారులు తప్పనిసరిగా డాక్యుమెంట్స్ ను(ఆర్సి డ్రైవింగ్ లైసెన్స్) తమ దగ్గర ఉంచుకోవాలని వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. త్రిబుల్ రైడింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైనర్లు అనగా చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వాహనాలు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని వాహనాలు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలని పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఇట్టి అవగాహన కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది రవీందర్ బాలరాజు రమేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓం భూం.. బుష్



- బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం
- పొంతన లేని కేటాయింపులతో గారడీ
- 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

**హైదరాబాద్, మార్చి 19:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు- కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

# పెనంలో నుంచి పొయ్యిలో..

**బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్, మార్చి 19:** అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. పదేళ్లపాటు- భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాథంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీ-లు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు' అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

**నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది**

**అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్ప**

**బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కేటీఆర్**



హైదరాబాద్, మార్చి 19: ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అవుతది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

# అబద్దాలతో నిండిన బడ్జెట్

**వాస్తవ విరుద్ధంగా కేటాయంపులు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్, మార్చి 19:** తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ-ల కోసం రూ.250 కోట్లు- కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు-గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# పెద్దల ఇళ్లు కూల్చండి

**హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం**

**హైదరాబాద్,మార్చి19:** హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.

# హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**హైదరాబాద్, మార్చి 19:** హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుంటాయన్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.

# కృష్ణానది ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి..




**న్యూఢిల్లీ, మార్చి 19:** కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.

# రేవంత్, కేటీఆర్‌కు ఊరట

**ఇరు నేతలపై నమోదైన కేసులను కొట్టేసిన హైకోర్టు**







**హైదరాబాద్, మార్చి 19:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌కు ఊరట లభించింది.

# అనర్హులకే బీపీఎల్ ప్రయోజనాలు

**రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది**

**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, మార్చి 19:** రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.



# ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం పూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్ధగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ- డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదా యంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో 25.5 నుండి 15.8 శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు,మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధి అకాశాలు పెంచడం, ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జిఎస్టీ తదితర పన్నులను తక్షణం సమీక్షించాలి.

# పిల్లల దొంగల ముఠా అరెస్ట్..





- రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్

**హైదరాబాద్, మార్చి 19 :** చిన్నపిల్లల విక్రయాలకు సంబంధించి భారీ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. అంతేకాకుండా, దత్తత తీసుకున్న 18 మంది పిల్లలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పిల్లల అక్రమ విక్రయాల్లో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల అనుసంధానంలో ముఠాలో ప్రధానంగా అమూల్య అనే మహిళ కీలకంగా వ్యవహరించినట్లు- నిర్ధారణ అయ్యింది. ఈ ముఠా 10 మంది చిన్నారులను అక్రమంగా విక్రయించింది. ఇంకా, అమూల్యతో పాటు- దీప్తి అనే మహిళ కలిసి మరో 8 మందిని అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. మగ శిశువులను ... 4లక్షలు, ...6లక్షల మధ్య అమ్మకాలు జరిపారు.ఇప్పటివరకు 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. ఇందులో 16 మందిని ఇప్పటికే రెస్క్యూ చేయగా, ఇంకా 9 మంది చిన్నారులను కాపాడాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలిగా అమూల్య పేరు నిలిచింది. ఆమె అసలు ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం ఆజంపురా యూపిహెచ్సీలో విధులు నిర్వహిస్తోంది. ఈ చిన్నారుల దత్తత లీగల్ ప్రాసెస్ ద్వారా జరగలేదు. చట్ట విరుద్ధంగా అక్రమ లావాదేవీల ద్వారా పిల్లలను విక్రయించారని పోలీసులు తెలిపారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం, దత్తత పక్రియ ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ అనుమతితో మాత్రమే జరగాలి. కానీ, ఈ ముఠా ఆ విధంగా కాకుండా అక్రమ మార్గాల్లో చిన్నారుల విక్రయాలను కొనసాగించింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి చిన్నారులను సేకరించారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయించారు. ఈ కేసుపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

**గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు**

**అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్**

**మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం**

**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**



న్యూఢిల్లీ, మార్చి 19: పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# ఇంఫాల్‌లో మళ్లీ ఘర్షణలు

**పరస్పరం రాళ్లు రువ్వుకున్న ఇరువర్గాలు**

**ఇంఫాల్, మార్చి 19:** మణిపూర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చురాచంద్‌పూర్ జిల్లాలో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. కాల్పులకు దిగాయి. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో పాటు- గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురికి తీవ్రగాయాలైనట్లు- సీనియర్ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లాలో మంగళవారం రాత్రి జోమి కౌన్సిల్, హ్మార్ ఇన్పురు తెగల మధ్య శాంతి ఒప్పందం కుదిరిన కొన్నిగంటల తర్వాత.. ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది.జోమి సంస్థకు చెందిన జెండాను కొందరు దుండగులు కూల్చివేసేందుకు యత్నించారు. ఆగ్రహించిన జోమి వర్గం హ్మార్ వర్గంపై కర్రలతో దాడికి దిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కొంతమంది వ్యక్తులు ప్రత్యర్థులపై కాల్పులు జరపడంతో పాటు ఆస్తులను కూడా ధ్వంసం చేశాయని సీనియర్ అధికారి తెలిపారు. ఇరు వర్గాలను నియంత్రించేందుకు భద్రతా దళాలు గాల్లోకి కాల్పులు జరిపాయని అన్నారు. అయితే ఎవరు ఎవరిపై కాల్పులు జరిపారో స్పష్టంగా తెలియలేదని అన్నారు. జోమి స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లాలో బంద్‌కు పిలుపునిచ్చింది.

# పాక్‌కు రక్షణ సమాచారం చేరవేత


**కాన్పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి అరెస్ట్**

**లక్నో,మార్చి19 :** పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐకు దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై కాన్పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిని ఉత్తర్‌ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం అధికారులు అరెస్ట్ చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జూనియర్ వర్క్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమార్ వికాస్ పాకిస్థాన్‌కు చెందిన ఏజెంట్‌తో కలిసి కుట్ర పన్నుతున్నట్లు- సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. 2025 జనవరిలో ఓ మహిళా పాకిస్థాన్ ఏజెంట్‌తో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయం అయ్యిందని.. ఆమె తనను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (ఇఐఊర)లో ఉద్యోగం చేసే నేహాశర్మగా పరిచయం చేసుకుందని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీకి సంబంధించిన సున్నితమైన విషయాలను అందించాలని..దానిని డబ్బులిస్తాని ముందు ఆశ చూపింది. అనంతరం అతడికి వలపు వల విసిరింది. దీంతో అతడు లూడో గేమ్ యాప్‌ను ఉపయోగించి సంస్థకు చెందిన సున్నితమైన పత్రాలు, పరికరాల వివరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తికి సంబంధించిన డేటా, ఉద్యోగుల సమాచారం వంటివి ఆమెకు చేరవేశాడు. లీక్ అయిన సమాచారం వల్ల భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఇదే పాక్ ఏజెంట్ నేహా శర్మకు లీక్ చేస్తున్న ఫిరోజాబాద్‌లో హజ్రత్‌పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెకానిక్ రవీంద్ర కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మొదట స్నేహం పేరుతో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఆమె అనంతరం అతడికి వలపు వల విసిరి..రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని, లేఖలను తీసుకున్నట్లు- తెలిపారు. ఇందులో గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నట్లు- వెల్లడించారు.

# సాయం చేయడం అదృష్టం!



**తిరుమల, మార్చి 19 :** ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లో నుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు. హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గం లో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు - హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే.. తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!



# 13 స్టేడియాల్లో ఐపీఎల్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్

## కొత్తగా ప్లాన్ చేస్తున్న బీసీసీఐ

**2025 ఐపీఎల్‌కు మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్‌కతా- బెంగళూరు మ్యాచ్‌తో ఈ మెగా లీగ్‌కు తెర లేవనుంది. దీంతో బీసీసీఐ ఇప్పటికే ఈ టోర్నీ ఏర్పాట్లను చకచకా చేసేస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి కూడా ఓపెనింగ్ సెర్మనీని బీసీసీఐ గ్రాండ్‌గా ప్లాన్ చేస్తోంది. మ్యూజిక్ కాన్సర్ట్, డ్యాన్స్ ఈవెంట్ ఉండనున్నాయి. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ తారలు హాజరై సందడి చేయనున్నారు. ఈసారి టోర్నీకి మొత్తం 13 స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ప్రతీ ఏడాది టోర్నీలో తొలి మ్యాచ్‌కు మాత్రమే ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది.**

ఈ సారి టోర్నీకి వేదిక కానున్న అన్ని స్టేడియాల్లో ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించాలని బోర్డు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా స్టేడియాల్లో జరగనున్న తొలి మ్యాచ్‌లో ఈవెంట్ ఉంటుందని తెలిసింది. ఓపెనింగ్ మ్యాచ్‌కే కాకుండా ప్రతీ స్టేడియంలో ప్రేక్షకులు ఈ అనుభూతి పొందేందుకే ఈ నిర్ణయ తీసుకోనున్నట్లు సమాచారం. 'మార్చి 22న కోల్‌కతా వేదికగా కేకేఆర్- ఆర్సీబీ మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది. ఈ ఈవెంట్?కు బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేయనున్నారు. ఈసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇచ్చేందుకు ప్రతీ స్టేడియంలో జరగనున్న తొలి మ్యాచ్?లో ఈవెంట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ టోర్నీకి ఆతిథ్యమివ్వనున్న అన్ని స్టేడియాల్లో ఈ ఈవెంట్?లు ఉంటాయి. ఇందులో సాంస్కృతిక, కల్చరల్ ఈవెంట్స్ ప్రదర్శన ఉంటుంది ' అని ఈవెంట్ ఆర్గనైజర్ ఒకరు స్టార్‌స్పోర్ట్స్‌తో చెప్పారు.

### కోల్‌కతా- లఖ్‌నవూ మ్యాచ్ రీషెడ్యూల్!

2025 ఐపీఎల్?కు మరో 3 రోజులే మిగిలి ఉంది. మార్చి 22న ఈ మెగా లీగ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఫుల్ షెడ్యూల్ వచ్చేసింది. అన్ని ఫ్రాంచైజీలు టైటిల్ నెగ్గడమే లక్ష్యంగా బరిలోకి దిగనున్నాయి. అయితే ఏప్రిల్ 06న కోల్‌కతా నైట్‌రైడర్స్ – లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మ్యాచ్? జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్?కు కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. కానీ ఆ మ్యాచ్?ను రీ షెడ్యూల్ చేసే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే? ఏప్రిల్ 06 ఆదివారం రోజున శ్రీ రామ నవమి ఉంది. ఈ పండగ సందర్భంగా ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఊరేగింపులు జరిగే అవకాశం ఉంది. అయితే ఊరేగింపులకు, మ్యాచ్‌కు భద్రత కల్పించడం పోలీసులకు సవాల్‌తో కూడుకున్న పని. అందుకే ఈ మ్యాచ్ నిర్వహణపై సందిగ్ధం నెలకొంది. భద్రతా కారణాల వల్ల మ్యాచ్‌ను రీ షెడ్యూల్ చేసే ఛాన్స్? ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ విషయంపై క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ అధ్యక్షుడు స్నేహాశీశ్ గంగూలీ సిటీ పోలీస్‌తో రెండుసార్లు చర్చించారు. కానీ, పోలీసుల నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదని తెలుస్తోంది. 'విభాగాల వారీగా వారికి ప్రాధాన్యత అంశాలు ఉన్నాయి. అందుకే సెక్యూరిటీ కల్పించలేమని చెబుతున్నారు. ఒకవేళ పోలీసుల సెక్యూరిటీ లేకపోతే ఏప్రిల్ 6న మ్యాచ్ కోసం వచ్చే 65 వేల మందికి పైగా వచ్చే ప్రేక్షకులను కంట్రోల్ చేయడం చాలా కష్టమవుతుంది' 'మార్చి 22న ఓపెనింగ్ సెర్మనీని గ్రాండ్‌గా నిర్వహించేందుకు రెడీ అయ్యాం.


# పలు స్పాన్సర్ షిప్‌లపై బోర్డు చర్చ




## సిగరెట్, క్రిప్టో కరెన్సీల యాడ్స్ నిషేధం?!

ఐపీఎల్ ప్రారంభం మరో ఐదు రోజుల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈనెల 20న బీసీసీఐ అపెక్స్ కమిటీ సమావేశం కానుంది. కోల్ కతాలో ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ నేపథ్యంలో టోర్నీకి సంబంధించిన చర్చలు జరుపుతారని సమాచారం. ముఖ్యంగా లీగ్ సందర్భంగా సిగరెట్, క్రిప్టో కరెన్సీకి సంబంధించిన స్పాన్సర్ షిప్ పై చర్చించనట్లు తెలుస్తోంది. ఈనెల 22 నుంచి అధికారికంగా ఐపీఎల్ ప్రారంభమవుతుంది. డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచ్ తో మెగాటోర్నీ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం కావడం ఆసక్తికరంగా మారింది. ఇక ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లీగ్ లో వచ్చే కొన్ని యాడ్లపై కూడా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సిగరెట్ కన్సమ్షన్, మద్యపానం తదితర సరోగేట్ యాడ్లను ప్రసారం చేయకుండా చూడాలని బోర్డును కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశించిన నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇక ఈ ఏడాది అక్టోబర్ లో మహిళా వన్డే ప్రపంచకప్ కు భారత్ ఆతిథ్యమిస్తోంది. అయితే ఈ టోర్నీకి సంబంధించిన వేదికలు, షెడ్యూలింగ్ ను ఏర్పాటు చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీనీ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈకమిటీ ద్వారా మెగా టోర్నీకి సంబంధించిన విధి విధానాల రూపకల్పన, కార్యాచరణను పూర్తి చేస్తారు. అలాగే ఈ ఏడాది వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో టీమిండియా సొంత గడ్డపై ఆడనుంది. ఆ సిరీస్ లకు సంబంధించి వేదికల నిర్ణయం కూడా చర్చకు రానుంది. అలాగే షెడ్యూలింగ్‌పై కూడా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముంది. బీసీసీఐ విధించిన పది పాయింట్ల ఫార్ములాలోని కుటుంబ సభ్యులపై ఆంక్షలను స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. విదేశీ పర్యటనలకు తమతోపాటు కుటుంబ సభ్యులను తీసుకెళ్తే బాగుంటుందని వ్యాఖ్యినించాడు. దీనికి లెజెండ్ కెప్టెన్ కపిల్ దేవ్ మద్దతునిచ్చాడు. ఆటగాళ్లకు అటు జట్టుతోపాటు, ఇటు ఫ్యామిలీ కూడా ముఖ్యమేనని తెలిపాడు. రెండు అంశాల మధ్య సమన్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తమ రోజుల్లో అటు ఆటతోపాటు ఇటు కుటుంబానికి సమ ప్రాధాన్యం ఇచ్చేవారమని తెలిపాడు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఘోరంగా ఓడిపోవడంతో ఆటగాళ్లపై కొన్ని ఆంక్షలను బోర్డు విధించింది. 45రోజులకుపైబడి ఉండే విదేశీ పర్యటనలో తమతో కుటుంబ సభ్యులతో గడిపేందుకు గాను కేవలం 2 వారాల వరకు మాత్రమే సమయం ఇచ్చింది. అదే పర్యటన 45 రోజుల లోపు ఉంటే తమ వెంట కుటుంబ సభ్యులను తీసుకు వెళ్లేందుకు అనుమతిని నిరాకరించింది. అలాగే ఆటగాళ్లకు ప్రైవేట్ భద్రత, డొమెస్టిక్ క్రికెట్ ఆడటం, లగేజీ విషయంలో కఠిన నిబంధనలు, అందరూ ఒకే బస్సులో ప్రయాణించడం , తదితర విషయాలపై ఆంక్షలను విధించింది. ఈ ఆంక్షల తర్వాత టీమ్ పనితీరు మెరుగుపడింది. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుంది.

# చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!



ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్మామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తెలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల్ నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%బీ% కింద పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేయాలని వీరు ముంబై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్లు నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. తమ దారులు వేరని, విడాకులు కావాలని ముంబై ఫ్యామిలీ కోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. విడాకుల సందర్భంగా భార్య ధనశ్రీ వర్మకు చాహల్ రూ. 4.75 కోట్లు భరణంగా ఇవ్వాలని కోర్టు నిర్ణయించగా క్రికెటర్ అంగీకరించాడు. ఇందులో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించగా.. మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. పరస్పర అంగీకారంతో విడిపోతున్నారని ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేయనుంది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%బీ% కింద విడాకుల కోసం నిర్దేశించిన 6 నెలల గడువును రద్దు చేయాలని కోరుతూ యుజ్వేంద్ర చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు బాంబే హైకోర్టు బుధవారం అనుమతించింది. చాహల్ ఐపీఎల్ పాల్గొంటారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రేపటిలోగా విడాకుల పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని ఏకసభ్య ధర్మాసనం జడ్జి జస్టిస్ మాధవ్ జాందార్ ఫ్యామిలీ కోర్టుకు సూచించారు. ఇక సోషల్ మీడియాలో భార్యాభర్తలిద్దరూ చాహల్, ధనశ్రీ వర్మ ఒకరినొకరు అన్ ఫాలో చేసుకున్నారు. ధనశ్రీతో దిగిన ఫొటోలను చాహల్ ఇటీవల డిలీట్ చేయగా, ధనశ్రీ వర్మ మాత్రం కొన్ని ఫొటోలను తన సోషల్ ఖాతాల్లో ఉంచింది. వీరు విడాకుల కోసం అప్లై చేసుకున్నారని, త్వరలోనే ప్రకటన చేస్తారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో వీరు విడాకులు తీసుకునేందుకు కోర్టును ఆశ్రయించడంతో విషయం కన్ఫామ్ అయింది. ఇక ఐపీఎల్‌లో చాహల్ పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగనున్నాడు. రూ.18 కోట్లతో పంజాబ్ మేనేజ మెంట్ గత ఏడాది చివర్లో జరిగిన మెగా వేలంలో చాహల్ ను కొనుగోలు చేసింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ తాజా ఎడిషన్ ప్రారంభమవుతుంది.

# ఐపీఎల్‌లో అంపైర్‌గా తన్మయ్ శ్రీవాస్తవ



భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ.. సహచరుడు త్వరలో జరిగే ఐపీఎల్‌లో అంపైర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నాడు. నిజానికి 2008 అండర్-19 వన్డే ప్రపంచకప్ సాధనలో తను కీలకపాత్ర కూడా పోషించాడు. అతను మరెవరో కాదు.. తన్మయ్ శ్రీవాస్తవ. కోహ్లీతోపాటే అండర్-19 ప్రపంచకప్ ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత ఐపీఎల్లోకి అడుగు పెట్టాడు. కింగ్స్ లెవన్ పంజాబ్ (పంజాబ్ కింగ్స్), డెక్కన్ చార్జర్స్, కోచీ టస్కర్స్ కేరళ తరపున ప్రాతినిధ్యం వహించాడు. అయితే మెగాటోర్నీలో విఫలం కావడంతో తను మళ్లీ ఈ వైపుకు రాలేదు. అయితే డొమెస్టిక్ క్రికెట్లో యూపీ తరపున 90 మ్యాచ్ లు ఆడి, 4900కిపైగా పరుగులు సాధించాడు. ఇక తాజాగా ఐపీఎల్లో అంపైర్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. తన్మయ్ అంపైర్‌గా ఎంపికైన విషయాన్ని యూపీ క్రికెట్ సంఘం అధికారికంగా వెల్లడించింది. సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. నిజమైన, అంకితభావం గల క్రికెటర్ ఫీల్డును వదలడని, ఒక మార్గం కాకుంటే మరో మార్గం ద్వారా ఆటలోనే ఉంటాడని తన్మయ్ గురించి ప్రశంసిస్తూ యూపీసీఏ ట్వీట్ చేసింది. ఇక అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో తన్మయ్ హీరోలా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ మ్యాచ్ లో వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగి 46 పరుగులు చేశాడు. దీంతో భారత్ 159 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత బౌలర్లు సత్తా చాటారు. వర్షం కారణంగా కుదించిన మ్యాచ్ లో ప్రొటీస్ ను 25 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 102 పరుగులకు మాత్రమే పరిమితం చేశారు. దీంతో 12 పరుగులతో భారత్ విజయం సాధించింది. ఆ టోర్నీలో కెప్టెన్ గా వ్యవహరించిన కోహ్లీకి ఎనలేని గుర్తింపు వచ్చింది. దీంతో తను ఐపీఎల్లోకి ఆ తర్వాత భారత జట్టులోకి ఎంపికై, దిగ్గజ ప్లేయర్ గా గుర్తింపు పొందాడు. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 మరో మూడు రోజుల్లో ప్రారంభమవనుంది. తొలి మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ .. ఈనెల 22న కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది. తొలి మ్యాచ్ లోనే కోహ్లీ బరిలోకి దిగనుండటం విశేషం. అలాగే అదే రోజు కోల్ కతాలోనే ఐపీఎల్ ఆరంభ వేడుకలు జరగుతాయి. అలాగే ఆ తర్వాతి రోజు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబద్‌తో, రాజస్థాన్ రాయల్స్ ఢీకొననుంది. అలాగే అదే రోజు సాయంత్రం జరిగే మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థులు చెన్నై సూపర్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ ఆడనుంది.

# మందకొడిగా టికెట్ల విక్రయాలు

## విశాఖలో ఢిల్లీ-లక్నో మ్యాచ్ అమ్ముడుపోని టికెట్లు

ఐపీఎల్ మ్యాచ్‌లపై క్రికెట్ అభిమానులకు ఆసక్తి తగ్గింది. ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు ఊపందుకోవడం లేదు. సాధారణంగా క్రికెట్ మ్యాచ్ అంటే టికెట్లు హాట్ కేకుల్లో అమ్ముడవుతుంటాయి. ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మరో ఆరు రోజుల్లో మ్యాచ్ జరగాల్సి ఉన్నా టికెట్ల విక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య జరగనుంది. దేశవ్యాప్తంగా మొత్తం 13 నగరాల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనుండగా అందులో విశాఖపట్నం ఒకటి. విశాఖపట్నంను రెండవ హోం టౌన్‌గా ఎంచుకోవడంతో ఢిల్లీ కేపిటల్స్ జట్టు తన తొలి మ్యాచ్ విశాఖపట్నంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో ఆడనుంది. విశాఖపట్నంలో ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ మార్చ్ 24వ తేదీన ఉంది. విశాఖలోని ఏసీఏ-వీడీఏసీ ఇంటర్నేషనల్ క్రికెట్ మైదానంలో ఈ మ్యాచ్ జరగనుంది. తిరిగి మార్చ్ 30వ తేదీన ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ ఉంది. వాస్తవానికి ఢిల్లీ కేపిటల్స్ జట్టు విశాఖపట్నంను హోం స్టేడియంగా ఎంచుకోవడానికి కారణం ఉంది. ఆ జట్టు యాజమాన్యంలో ఒకరు విశాఖపట్నంకు చెందిన వ్యక్తి. అందుకే ఈ జట్టు హోం స్టేడియంలుగా ఢిల్లీ, విశాఖపట్నం నగరాల్ని ఎంచుకుంది. మార్చ్ 24న జరిగే ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయిట్స్ మ్యాచ్ టికెట్ విక్రయాలను మొన్న శుక్రవారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేశారు. కానీ ఎందుకో తెలియదు కానీ జనాదరణ లేదు. ఆన్‌లైన్‌లో ఆశించిన స్థాయిలో టికెట్లు విక్రయం కాలేదు. టికెట్లు విడుదల చేసి 4 రోజులు అవుతున్నా అభిమానులు ఆసక్తి చూపించడం లేదు. మ్యాచ్ గురించి, టికెట్ల ఆన్‌లైన్ విక్రయాలు గురించి ఏసీఏ తగిన ప్రచారం చేయకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. విశాఖలో జరిగే మ్యాచ్‌లకు సరైన ప్రచారం లేకపోవడం, నిర్వహణ లోపం ప్రధాన కారణాలుగా తెలుస్తున్నాయి. మార్చ్ 24 తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ జరగనుంది. గతంలో ఢిల్లీ కేపిటల్స్ ఇక్కడ ఆడిన రెండు మ్యాచ్‌లు, సీఎస్కే వర్సెస్ కేకేఆర్ మ్యాచ్‌లకు ఆదరణ గట్టిగా లభించింది. మొత్తానికి విశాఖపట్నం మ్యాచ్ నిర్వహణ అట్టర్ ఫ్లాప్ అని తెలుస్తోంది. అమ్ముడుపోని టికెట్లతో బీసీసీఐ తల పట్టుకుందట.



# వరుస సినిమాలతో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి

మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్‌లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.



# ఆ సినిమా ఇంకా బలంగా ఉంటే చేస్తా

## షాలినీ పాండే

'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.



# స్టార్ హీరో ప్రేమలో పడ్డ నిధిఅగర్వాల్

నిధి అగర్వాల్ ఈ పేరు ప్రస్తుతం నెట్టింట్లో హాట్ టాపిక్‌గా మారిపోయింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ఇరుక్కున్న వారిలో నిధి అగర్వాల్ పేరు కూడా వినిపిస్తోంది. త్వరలోనే ఈ హీరోయిన్ ని అరెస్ట్ చేస్తారంటూ సోషల్ మీడియాలో మెయిన్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా నిధి అగర్వాల్ ప్రేమ ముచ్చట్లు కోలీవుడ్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ఈ హీరోయిన్ తమిళ హీరోలలో ప్లే బాయ్ ఇమేజ్ సంపాదించిన నటుడు శింబుతో ప్రేమలో ఉందని చాలా రోజుల నుండి వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆ మధ్యకాలంలో ఈ వార్తలు వచ్చి వైరల్ అయినప్పుడు అదంతా ఏమీ లేదు. నేను కేవలం ఆయనతో సినిమా మాత్రమే చేసాను రిలేషన్ లాంటిది ఏది లేదు అని కొట్టి పారేసింది. కానీ మరోసారి నిధి అగర్వాల్ శింబుల ప్రేమ వార్తలు కోలీవుడ్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతున్నాయి.అయితే శింబుతో నిధి అగర్వాల్ ప్రేమలో ఉందని వీరిద్దరి ప్రేమ నిజమేనని ప్రేమ మాత్రమే కాదు ఇద్దరు డేటింగ్ కూడా చేస్తున్నారని శింబు ఇంటికి నిధి అగర్వాల్ ఈ మధ్యనే షిఫ్ట్ అయినట్టు తెలుస్తోంది. అంతేకాదు నిధి అగర్వాల్ ఇంట్లో వాళ్ళు శింబుని అల్లుడుగా చేసుకోవడానికి అస్సలు ఒప్పుకోవడం లేదట. దాంతో శింబు తల్లిదండ్రులనైనా ఒప్పించి ఈ పెళ్లి చేసుకుందామని నిధి శింబు ఇంటికి మకాం మార్చినట్టు తెలుస్తోంది. మరి నిజంగానే శింబు నిధి అగర్వాల్ ప్రేమించుకున్నారా.. కోలీవుడ్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఉన్న నిజమెంత అనేది తెలియాల్సి ఉంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463